మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 21-07-2025 | సంపుటి : 14 | సంచిక :45 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 21-07-2025 | Volume :14 | Issue:45 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# ఇంకా ఒక్క అడుగు దూరమే

## త్వరలో నెరవేరనున్న ఐదు దశాబ్దాల డ్రీమ్..



ఓరుగల్లు ప్రజల ఐదు దశాబ్దాల డ్రీమ్.. వేలాదిమంది నిరుద్యోగుల ఎదురుచూపులు నెరవేరబోతున్నాయి.. అక్కడి ప్రజల పోరాట ఫలితం పట్టాలు ఎక్కడానికి ఇంకా ఒక్క అడుగు దూరం మాత్రమే మిగిలి ఉంది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చక చకా జరిగిపోతుంది. నీళ్లు.. నిధులు.. నియామకాలు.. కాజీపేటకు డివిజన్ హోదా, కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసిన ఉక్కు సంకల్పం ఇది.. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేలాది మంది నిరుద్యోగుల డ్రీమ్..ఎట్టకేలకు ఆ కల కార్యరూపం దాల్చబోతుంది.. ఇక్కడ ఉత్పత్తి అయ్యే కోచ్ లు పట్టాలు ఎక్కడానికి టైం దగ్గర పడింది.. కల నెరవేరబోతున్న వేళ అక్కడ సంబరాలు అంబరాన్నంటున్నాయి.

కోచ్ ఫ్యాక్టరీ సాధన ఉద్యమం ఇప్పటిది కాదు.. ఉత్తర భారతదేశానికి దక్షిణ భారతదేశానికి మధ్య వారధిగా ఉన్న కాజీపేట జంక్షన్ ను డివిజన్ కేంద్రంగా అప్ గ్రేడ్ చేయాలి.. ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించాలని దాదాపు ఐదు దశాబ్దాల నుండి రగులుతున్న నిరంతర పోరాటం ఇది. కోచ్ ఫ్యాక్టరీ సాధన ఉద్యమమే నాడు తెలంగాణ రాష్ట్రసాధన పోరాటానికి ఆయుపట్టుగా నిలిచింది. వేలాదిమంది నిరుద్యోగులను ఉద్యమానికి ఉసిగొలిపింది.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విభజన చట్టంలో కూడా అప్పటి కేంద్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయాన్ని ప్రధాన అంశంగా పొందుపరిచింది.

రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే కోచ్ ఫ్యాక్టరీ వస్తుందని అంతా భావించారు.. కానీ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ఆ కళ నెరవేరలేదు%ా% ఉద్యమాలు ఆగడం లేదు.. ఈ నేపథ్యంలో 2023 జూలై 8వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైల్వే మ్యాను ఫ్యాక్చురింగ్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.. ఆ తర్వాత కోచ్ ఫ్యాక్టరీ గా అప్ గ్రేడ్ చేశారు. 165 ఎకరాల విస్తీర్ణంలో ఈ భారీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కాజీపేట జంక్షన్ పక్కనే అయోధ్యపురం వద్ద ప్రస్తుతం రైల్వే వ్యాగన్ మ్యాని ఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయి.

కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాడిన జనం కళ్లలో ఆనందం కనిపిస్తుంది.. ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతున్న నేపథ్యంలో స్థానికులంతా ఆనందంతో ఉప్పొంగి పోతున్నారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేసిన ఇక్కడి ప్రజలు ఆ కల నెరవేరుతున్న వేళ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయోధ్యపురం వద్ద జరుగుతున్న రైల్వే మ్యాని ఫ్యక్షరింగ్ నిర్మాణ పనులు దాదాపుగా 80 శాతం పూర్తి అయ్యాయి. ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి ఉపాధి లభిస్తుంది.. ఎలాంటి పరిశ్రమలు లేని వరంగల్ కు ఇది అతిపెద్ద వరంగా ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.

అయితే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పై రైల్వే ఉద్యోగుల జేఏసీ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ, కాజీపేట జంక్షన్ కు డివిజన్ హోదా ఇచ్చేంతవరకు తమ పోరాటాలు ఆగవని అంటున్నారు.

# శుభాన్షు శుక్లాపై ప్రశంసలు



నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రధాని మోదీ పార్లమెంటు భవనానికి చేరుకున్నారు. సమావేశాలకు ముందు పార్లమెంట్ బయట ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. వర్షాకాల సమావేశాలకు ప్రాధాన్యం ఉందన్నారు. అలాగే అంతరిక్ష రంగంలో భారత్ చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవలె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో కొన్ని రోజులు ఉండి వచ్చిన శుభాంశు శుక్లాను ప్రధాని మోదీ కొనియాడారు. ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం తమ లక్ష్యాలను 100 శాతం పూర్తిచేసిందని గుర్తు చేశారు.

భారత సైనిక బలగాల సత్తాను ప్రపంచం చూసింది. మేడిన్ ఇండియా ఆయుధాలు ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయి అని అన్నారు. అలాగే దేశంలో శాంతి, ప్రగతి కలిసి నడుస్తున్నాయని, దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న ఉగ్రవాదం, నక్సలిజాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తున్నామని పేర్కొన్నారు. వందలాది జిల్లాలు నక్సలిజం నుంచి విముక్తి పొందాయని వెల్లడించారు. రెడ్ కారిడార్‌గా చెప్పుకున్న ప్రాంతం, ఇప్పుడు గ్రీన్ గ్రోత్ జోన్‌లో ఉందని ప్రధాని మోదీ అన్నారు.

# గుప్త నిధుల కోసం వేటగాళ్ళ తవ్వకాలు..



శ్రీ సత్యసాయి జిల్లా గొరవన హళ్లి గ్రామంలో పురాతన శివాలయం ఉంది. జయమంగళి నది తీరంలో ఉన్న ఈ ఆలయం అలనాటి వైభవానికి గుర్తు. దీనిని విజయనగర రాజులు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఈ ఆలయం శిధిలావస్థకు చేరుకుంది. దీనికి ముఖ్య కారణం ప్రభుత్వం ఆలయం అభివృద్ధి వైపు దృష్టి పెట్టకపోవడం ఒకటి అయితే.. మరొకటి గుప్త నిధుల కొడం వేటగాళ్ళు తవ్వకాలు. కను శిధిలావస్థకు చేరుకుంటున్న ఈ గుడిని కాపాడాలని ఆలయాన్ని తిరిగి పునఃనిర్మించాలని ఆ ఊరి ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఈ ఆలయంలో శివలింగం చాలా ప్రత్యేకం**

ఈ ఆలయం బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న హిందూపూర్ కు పది కిలోమీటర్ల లోపే ఉంటుంది. జయమంగళి నది తీరంలో 16వ శతాబ్దం లో విజయనగర రాజులు ఈ శివాలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది. అంటే ఈ శివాలయం నిర్మాణం%ా% హిందూపూర్ లో ఉన్న లేపాక్షి ఆలయం నిర్మాణం దాదాపు ఒకేసారి జరినట్లు చెబుతున్నారు. విజయనగర రాజుల పాలన సమయంలో ఈ నదీ తీరంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించే వారని ఆలయ ప్రాంగణం లోని శాసనాల ద్వారా తెలుస్తుంది. ఈ ఆలయంలో శివలింగం చాగంటి గారు చెప్పినట్లు బ్రహ్మ సూత్రంతో ఉంటుందని.. అందుకనే ఈ శివలింగం చాలా అరుదైనది.. ప్రత్యేకమైనదని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాదు ఈ పురాతన శివాలయం విజయనగర రాజుల కాలం నాటి వాస్తు శిల్పకళా సంపదకి నిదర్శనం. నేటికీ ఈ ఆలయంలోని శిల్ప సౌందర్యం, ప్రాంగణం, ప్రాకారాలు, ఉయ్యాల మంటపం వీక్షకులను కట్టిపడేస్తాయి. ఈ శివాలయం పక్కన లక్కమ్మ అనే అమ్మవారి ఆలయం కూడా ఉంది.

# పునర్విభజన'తో దక్షిణాదికి నష్టం

హైదరాబాద్, జూలై 20 జనాభా నియంత్రణ అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో నిర్వహించిన టాక్ జర్నలిజం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల తరఫున వారి సమస్యలను పార్లమెంటులో సమర్థంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని పొందుపర్చారన్నారు. జనాభా ఆధారంగా పార్లమెంటులో ఆయా రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో ప్రతి పదేళ్లకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టేవారన్నారు. అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971లో రాజ్యాంగ సవరణ చేసి లోక్‌సభ స్థానాలను 543కు పరిమితం చేసినట్లు చెప్పారు. 30 ఏళ్ల తర్వాత

2లో



# ఢిల్లీకి చేరిన పంచాయితీ



హైదరాబాద్, జూలై 20 కమలం పార్టీ పంచాయితీ ఢిల్లీకి చేరింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బహిరంగంగా చేసిన తీవ్ర విమర్శలు బీజేపీతోపాటు మిగతా రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే..! దీనిపై పార్టీ అధినాయకత్వం ఎలా స్పందించబోతోంది? అనేది ఉత్కంఠంగా మారింది. ఈటలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందా? లేక సంజయ్‌తో సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు కూడా ఢిల్లీ వెళ్తుండడంతో.. అధిష్ఠానం వైఖరి ఆసక్తికరంగా మారిందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈటల వ్యాఖ్యలకు సంబంధించి రాష్ట్ర పార్టీ ముఖ్యులు వీడియో క్లిప్పింగ్‌లను శనివారమే పార్టీ అధినాయకత్వానికి నివేదించగా, ఆదివారం మరో నివేదికను అందించినట్లు సమాచారం. ఈటల నాలుగేళ్ల క్రితం పార్టీలో చేరినప్పటి నుంచి.. ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యతను ఈ నివేదికలో పొందుపరిచారు. "ఈటల రాజేందర్, ఆయన అనుచరులు బీజేపీలో చేరి నాలుగేళ్లయ్యింది. నాటి కేసీఆర్ సర్కారు ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, కేసులు పెట్టి జైలుకు పంపేందుకు సిద్ధమైతే.. బీజేపీ ఆదుకుంది. పార్టీలో చేర్చుకుని, హుజూరాబాద్ ఉప ఎన్నికలో టిక్కెట్ ఇచ్చింది. ఆయన గెలుపుకోసం పార్టీ శ్రేణులు అహరహం శ్రమించాయి. 3 వేల మంది కాషాయ కార్యకర్తలతోపాటు ఆరెస్సెస్ కార్యకర్తలు, జాతీయవాదులంతా హుజూరాబాద్‌లో ఊరూరా పాగా వేసి.. సొంత ఖర్చుతో తింటూ, సత్రాల్లో, చెట్ల కింద బస చేస్తూ.. ఇంటింటికీ వెళ్లి, ఈటల గెలుపును భుజాన వేసుకుని పనిచేశారు. బీజేపీలో చేరిన కొద్ది రోజులకే ఈటలను ఏకంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఆయనకున్న రాజకీయ అనుభవం, నేతలతో ఉన్న పరిచయాలను దృష్టిలో పెట్టుకుని, ఏకంగా జాయినింగ్స్ కమిటీ బాధ్యతలను కూడా అప్పగించారు. అయితే.. ఒక్క ముఖ్య నేతను కూడా ఆయన బీజేపీలోకి తీసుకురాలేకపోయారు. అటు గజ్వేల్, ఇటు హుజూరాబాద్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించడమే కాకుండా.. కేసీఆర్‌ను ఢీకొట్టడానికి అన్ని విధాలా పార్టీ అండగా నిలిచింది.అయినా రెండు స్థానాల్లో చేదు ఫలితమే మిగిలింది. అయినప్పటికీ గత పార్లమెంట్ ఎన్నికల్లో సునాయసంగా గెలిచే మల్కాజిగిరి టక్కెట్ ఇచ్చి గెలిపించుకున్నాం" అని ఆ నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు, ఈటల అనుచరులకు పదవులు, ప్రాధాన్యత ఇవ్వలేదనే ప్రచారాన్ని తిప్పికొడుతూ.. కరీంనగర్ జిల్లా, మండల, బూత్ కమిటీల జాబితాను పార్టీ జిల్లా నాయకత్వం విడుదల చేసింది. అందులో ఈటల రాజేందర్ అనుచరులకే 60 శాతానికిపైగా పదవులను కట్టబెట్టినట్లు పేర్కొంటూ.. వారి వివరాలను విడుదల చేసింది. కాగా, సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు కూడా ప్రారంభం కానుండడంతో.. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తోపాటు కొంతమంది పార్టీ ఎంపీలు ఆదివారం ఢిల్లీ వెళ్లారు. ఈటల మాత్రం సోమవారం ఉదయం వెళ్లనున్నారు.

**నేడు నడ్డాతో రాంచందర్‌రావు భేటీ**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా సంజయ్, ఈటల మధ్య తలెత్తిన విభేదాల అంశం కూడా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాలను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకుంటారని ఆ వర్గాల తెలిపాయి.

# హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!



2లో

# పునర్విభజన'తో దక్షిణాదికి నష్టం

మళ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామన్నారని, ఈలోపు దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన కారణంగా ఇక్కడి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశంలేదన్నారు.దీంతో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య పెరిగి.. అక్కడి వారి ఆధారంగానే కేంద్రప్రభుత్వం ఏర్పడితే.. దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదన్న అనుమానం వ్యక్తంచేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వబోమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పే మాటలను తాము నమ్మడం లేదన్నారు. ఎందుకంటే రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎమ్మెల్యే స్థానాల పెంపుపై దృష్టి పెట్టలేదని, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకశ్మీర్, అసోం రాష్ట్రాలలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచిందని ఆరోపించారు. మందబలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలకు వెళ్లి ఏమీ చేయలేమని చెప్పారు. తాము ఎవరిపై తెలుగు భాషను రుద్దనప్పుడు వాళ్లు ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాగా, ప్రకృతి సహకరించకున్నా.. పంటల సాగుకు సిద్ధపడ్డ రైతులు యూరియా దొరక్క ఇబ్బంది పడుతున్నారని, వారి కష్టాలను కాంగ్రెస్ సర్కార్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు గండ్ర వెంకటరమణారెడ్డి, వాసుదేవరెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. ఓవైపు కేంద్రమంత్రి సేంద్రియ వ్యవసాయం చేయాలంటున్నారని, మరోవైపు కేంద్రం నుంచి ఎరువులు వస్తేనే తాము పంపిణీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయరంగంపై నిర్లక్ష్యం వహించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అని వారు విమర్శించారు.

## హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!

హైదరాబాద్/వరంగల్, జూలై 20 : రాష్ట్రంలో మరో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్లలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, దానికి అనుబంధంగా క్రీడా పాఠశాలను మంజూరు చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, యశస్వినీరెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్లలో జాతీయ రహదారికి ఆనుకుని 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందని సీఎం దృష్టికి తెచ్చారు.ఉమ్మడి జిల్లాల వారీగా క్రీడా మైదానాలు, క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించారు. ఓరుగల్లు నగరంలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, విధివిధానాలు సిద్ధం చేయాలంటూ యువజన, క్రీడల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. నెలాఖరులోగా స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు. అతి త్వరలోనే క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల మంజూరుకు చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి వారం, పది రోజుల్లో ఉత్తర్వులు జారీ కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, తమ విజ్ఞప్తికి వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్ ):** ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ లోని కురుమనగర్,ఉప్పల్ హిల్స్,లక్ష్మి నరసింహకాలనీ లో పళ్ళు దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై అందరిపై ఉండాలని, ప్రజలు అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో వెలసిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** పెద్దవంగర మండలంలో నిర్మాణంలో ఉన్న ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయ భవనాలు తుది దశకు చేరుకున్నప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు

# శ్రీశ్రీ త్రిశక్తి నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్ ):** బోనాల పండుగ సందర్భంగా హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ శ్రీశ్రీశ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరిష్ లు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో విరజిల్లాలని మొక్కుకున్నట్లు వెల్లడించారు. కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటే అనుకున్న పనులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సాయి, చెల్లోజు ఎల్లా చారి, వంగాల సంతోష్ గుప్తా బిజెపి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# బస్తీ బాట"తో కాలనీలలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై కృషి : నెమలి అనిల్ కుమార్

ం-కాంగ్రెస్ పార్టీ "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా గ్రీన్ హిల్స్ కాలనీలో కాలనీవాసులతో కలిసి పర్యటించిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్):** "బస్తీ బాట"లి కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పర్యటించడం జరిగింది. కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి , అడ్వైజర్ శ్రీపాద సర్వేశ్వర్ రావు,,గ్రీన్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు నెమలి సత్తయ్య ,గోవర్ధన్ రెడ్డి ,మోసిన్ ,అల్తాఫ్ ,అశోక్ ,వరుణ్ రెడ్డి ,మోటె సురేష్ ,విజయ్ గౌడ్ ,హనుమంత్ ,పాపి రెడ్డి ,జహంగీర్ ,మధు రెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్ సి. సెల్ అడ్వైసర్ పీజీ..సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,కోయలకొండ రాజేష్ ,శ్రీనివాస్ ,సాయి ,రఘు ,హరి ,రవి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి బోనం సమర్పించిన కార్పొరేటర్ బన్నాల గీత

-అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్ ):** ఆషాడం మాసం బోనాల పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా బ్యాంక్ కాలనీ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించారు.

అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనం సమర్పించడం జరిగిందని తెలుపుతూ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, అదేవిధంగా అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి కేటీఆర్,హరీష్ రావు, ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ల పై ఉండాలని కొని ఆకాంక్షించారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశం,బాబున్న, సందీప్ భూషణ్ ,శ్రీనివాస్,మనోజ్, రమేష్ ,శేఖర్, ప్రదీప్, మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హేమ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో

**హైదరాబాద్ జూలై 20 ( నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ హేమానగర కాలనీ అధ్యక్షులు మాడుగుల శివ యాదవ్ అధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

కార్యదర్శి లడ్డు శ్రీనివాస్, పాకగిరి జగదీశ్వర్ రెడ్డి కోశాధికారి శ్రీనాథ్, కమిటి సభ్యులు పెద్దిరెడ్డి, హరపాల్ రెడ్డి, %ఖ%, ఎ. మల్లారెడ్డి. యోగ గురువు ఫణిందర్, గాంధీ, ఎ. వేణు హైకోర్ట్ అడ్వకేట్.

డి. శ్రీనివాస్, న్యూ సేమానగ కాలనీ అధ్యక్షులు కట్కం రాజేష్, కోశాధికారి వీరన్న చారి, మోహన్ రావు, మాజీ అధ్యక్షులు చంద్ర మౌళి, ఒమ్ ప్రకాష్ మాజీ అధ్యక్ష,మాజి సెక్రటరీ మల్లయ్య,

మ్యాక్డోల్ కాలనీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి. సెక్రటరీ

మల్లేష్, వెస్ట్ బాలాజీ హీల్స్ ప్రెసిడెంట్ చింతల శ్రీనివాస రెడ్డి విజయలక్ష్మి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పెద్దవంగర మండలంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలకు నిధుల మంజూరుపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి సీతక్కను కోరారు.

నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంబంధిత భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ని నేడు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పెద్దవంగర మండలంలో ప్రభుత్వ సేవల బలపరిచే క్రమంలో ఈ భవనాలు పూర్తి కావడం ఎంతో అవసరం. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలంటే ఆధునిక భవన సదుపాయాలు తప్పనిసరి. ఇటీవలి కాలంలో భవన నిర్మాణం నిలిచిపోవడంతో అధికారులు కూడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు..మంత్రి సీతక్క ఈ వినతిని సానుకూలంగా పరిశీలిస్తూ, సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి( ఉప్పల్ పి జె ఆర్ ) జన్మదిన వేడుకలు

### ౦ ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి (ఉప్పల్ పీజే ఆర్ ) జన్మదిన వేడుకలు ఆదివారం ఉప్పల్ రామస్వామి ఫంక్షన్ హాల్ లో అభిమానులు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిలుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై జితేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జితేందర్ రెడ్డి ప్రజాసేవలో ఉంటూ మరెన్నో పుట్టినరోజులు ఇలాంటివి జరుపుకోవాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జితేందర్ రెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు రామంతపూర్ లో ఫలహారపు బండి ఊరేగింపు


### ౦ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సినీ దర్శకులు నిర్మాత త్రినేత్రరావు



**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్ ):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ ఆహ్వానం మేరకు రాజు యాదవ్, యాదవ్ సంఘం ప్రతినిధి బొట్టు చిన్న ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రామంతపూర్ లో నిర్వహిస్తున్న పలారం బండి ఊరేగింపుకు సినీ దర్శకులు మరియు నిర్మాత త్రినేత్రరావు నక్కిని ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున ఊరేగింపుకు ఏర్పాట్లు చేసి ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. అంగరంగ వైభవంగా నిర్వహించే పలహారపు బండి ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.


# బోనాల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్





**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్):** ఆషాడ బోనాల జాతరను పురస్కరించుకొని నాచారం డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి,డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్,రాజి రెడ్డి,గంధమల్ల గోపి, మొర నర్సింహా రెడ్డి మరియు ఇతర నాయకులు ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆషాడ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్):** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం డివిజన్ లోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రెడ్డి సందర్శించి అమ్మవార్ల ప్రత్యేక పూజలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని కోరుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దివ్య కృపాకటాక్షాలు దీవెనలు ఆశీస్సులు అందరిపై ఉండాలి: బిజెపి నేత పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్, జూలై 20( నమస్తే హైదరాబాద్):** పవిత్ర ఆషాడ బోనాల జాతర సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలోని పోచమ్మ ఆలయంలో బోనాల పండుగను బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఘనంగా జరుపుకొని కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి దివ్య కటాక్షములను పొంది అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పవిత్ర ఆషాడ మాసంలో ఆ అమ్మవారికి బోనాన్ని సమర్పించి చేసుకునే బోనాల పండగను అందరు భక్తి శ్రద్దలతో చేసుకోసుకుని ఆ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందుకోవాలని కొరారు. ఆ అమ్మవారి దివ్య కృపాకటాక్షలు, దీవెనలు, ఆశీస్సులు నాచారం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలియజేశారు .

# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనం సమర్పించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్):** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం రామంతపూర్ డివిజన్లోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. స్థానిక భక్తుల మధ్య శ్రద్ధ భక్తులతో పాల్గొన్న కార్పొరేటర్ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు వేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం







**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 20)** మండల పరిధిలోని పస్తాల గ్రామానికి వెళ్లే రోడ్డు వేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామ ప్రజలు, యువకులు ఆదివారం ధర్నాకు దిగారు. పస్తాల ఎక్స్ రోడ్డు నుండి గ్రామానికి వెళ్లే ఈ రోడ్డు నుండి స్కూల్ పిల్లలు రైతులు మహిళలు గర్భిణీ స్త్రీలు వికలాంగులు అనేకమంది నడుస్తారని, అడుగడుగున గుంతలతో రోడ్డు అద్వానంగా తయారైందని ప్రయాణం నరకప్రాయంగా మారిందని అన్నారు.గత పది సంవత్సరాలుగా పాలకులు ఈ రోడ్డును పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సరిగా లేకపోవడంతో గ్రామానికి వచ్చే బస్సులు కూడా రావడం లేదని దీనిపై స్పందించి వెంటనే రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గాజుల అశోక్, అనిల్, శ్రీకాంత్, వినయ్, సంతు, వికాస్, జాన్, సతీష్, మధు, కృష్ణ, మధు, చరణ్, మనోహర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**నమస్తే హైదరాబాద్ :** తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరీ సైన్స్ -1, పొలిటికల్ సైన్సు -1, సెరికల్చర్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ -1, జువాలజీ- 1, ఆంగ్లము -2 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో ఓసి బీసీలకు 55%, ఎస్సీ ఎస్టీలకు, 50% మార్కులు కలిగి ఉండాలన్నారు. ఎస్ఈటి/ఎన్ఈటి/ పీహెచ్డీ తోపాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 22, 23 తేదీలలో సాయంత్రం 4:30 నిమిషాల లోపు కళాశాలలో అందించాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కళాశాల జూనియర్ అసిస్టెంట్ అమరేందర్ రెడ్డి ( ఫోన్ నెంబర్ 95421 10611 ) లో సంప్రదించాలన్నారు.



## కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 20)** కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కలాశాల నాగారం (వర్ధమానుకోట)లో ఇంటర్మీడియట్ కోర్సులలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారిణి ఎండి.షిరీన్ తెలిపారు.ఈ విద్యా సంవత్సరానికి (2025-26) ఇంటర్మీడియట్ బైపిసి ఎమ్ ఎల్ టి గ్రూపులలో కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని

స్పాట్ అడ్మిషన్లు జూలై 22 నుండి జూలై 28 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు కేజీబీవీ పాఠశాల/జూనియర్ కలాశాల వర్ధమానుకోట, నాగారం నందు నిర్వహించబడునని,10వ తరగతి మార్కుల మెమో మరియు సర్టిఫికెట్లతో విద్యార్థులు హాజరుకావాలని తెలియచేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

### నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించిన ఎమ్మెల్యే



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని అధికారిక నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి విశేషంగా చర్చించారు.ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కావాలన్న అభ్యర్థనను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే యశస్విని పాలకుర్తి నియోజకవర్గంలో యువత ఎక్కువగా ఉన్నందున అది స్థానిక యువత కోసం,క్రీడా అభివృద్ధి కోసం ఎంతో అవసరమని వివరించారు.దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైరాబాద్,శేరిలింగంపల్లి :** ఆషాడ బోనాల పండుగను పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి, చందానగర్, నల్లగండ్ల, గుల్మొహర్ పార్క్, రాజీవ్ గృహకల్ప, సందయ్య నగర్, శాంతి నగర్, శివాజీ నగర్, డివిజన్ లోని వివిధ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఐజి ఫేస్ 1 లోని ఎల్లమ్మ తల్లికి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు వివిధ సంప్రదాయాలను గౌరవించాల్సి ఉందన్నారు. బోనాల వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందని తెలిపారు. కార్పొరేటర్ తో డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశం గౌడ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, ఆయా టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజ స్థాపన కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాడుతుంది


### కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 20)**కుల రహిత సమాజ స్థాపన కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాడుతుందని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూలై 22 23 24 తేదీలలో జరుగనున్న కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని కులాలు మతాలు సమానమని అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొంటే వాటిని విస్మరించి కులాల మధ్య మతాల మధ్య కేంద్ర పాలకులు చిచ్చు పెడుతున్నారని అన్నారు. దేశంలో ఏదో ఒకచోట నిరంతరం దళితులపైన దాడులు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగంలో దళితులకు కల్పించిన హక్కులు చట్టాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.దళితుల హక్కులు సమానత్వ సాధన కోసం కెవిపిఎస్ నిరంతరం దళితుల పక్షాన నిలబడి పోరాడుతుందని తెలిపారు. కుల రహిత సమాజ స్థాపన కోసం పోరాడుతున్న కెవిపిఎస్ ను ఆదరించాలని కొరారు.ఈ సందర్భంగా జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, వెంకన్న, శ్రీధర్,మహేశ్వరీ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 20 ( నమస్తే హైదరాబాద్ ):** ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా నేడు ఉప్పల్ నియోజకవర్గం

హబ్సిగూడ,ఉప్పల్ ,మరియు రామంతపూర్ డివిజన్ లోని గాంధీనగర్ రేణుక ఎల్లమ్మ,రామ్ రెడ్డి నగర్ రేణుక ఎల్లమ్మ . నల్ల పోచమ్మ దేవాలయం, ఉప్పల్ డివిజన్ లో లక్ష్మీనారాయణ కాలనీలో మల్లెల మైసమ్మ మరియు బాల ఉప్పలమ్మ శ్రీ రమణపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఫిక్ , టీపీసీసీ డెలికేట్ తోఫిక్ , లోకాస్, సందీప్, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, మధుబాబు, సురేందర్ రెడ్డి, సుధాకర్, నాగరాజు, బ్రహ్మచారి, కుమార్ ఆర్టిసి, వేణు, శంకర్,బుల్లెట్ అశోక్, సచిన్ , చింటూ, ప్రశాంత్,డివిజన్ కాంగ్రెస్ కమిటీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యేల బృందం



**హనుమకొండ జూలై 20 నమస్తే హైదరాబాద్** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సారథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్. నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎం తో చర్చించారు.ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలను స్థాపించడం ద్వారా రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడానికి మరియు క్రీడలను ప్రోత్సహించడానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అంతర్జాతీయ, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రాతినిధ్యం వహించిన అనేక మంది క్రీడా దిగ్గజాలు ఉన్నారని, వారిలో చాలా మందికి కేంద్ర ప్రభుత్వం నుండి అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా లభించాయని సీఎం కి వెల్లడించారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉ ందని, ఇందులో జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడలు మరియు ఆటలకు సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ స్టేడియం రాష్ట్ర మరియు జిల్లా స్థాయి విద్యార్థులు/ప్రాంతీయ క్రీడాకారులు వారి సాధారణ శిక్షణ కోసం ఉపయోగించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం వరంగల్ మహా నగరం అన్ని వైపులా విస్తరిస్తూ జనాభా పెరుగుతోందని, కావున ప్రస్తుత స్టేడియం క్రీడాకారుల అవసరాలను తీర్చలేక పోతుందని వివరించారు. అందుకోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయవలసిన అవసరం ఉందని ఇది విద్యా అభ్యాసం, ప్రత్యేక క్రీడా శిక్షణలు, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు, అథ్లెట్లపై దృష్టి పెడుతుందని కోరారు. క్రీడా పాఠశాల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ (%ఖఖణూ%) భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలోని సర్వే. నెం. 325లో 20 ఎకరాల భూమి జాతీయ రహదారి 163కి అనుకోని నగరానికి దగ్గరగా అందుబాటులో ఉందని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ ఉత్తర తెలంగాణలో ఒక విద్యా కేంద్రంగా ఉందని, ఇక్కడ %చీ×ు%, కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 3 మెడికల్ కాలేజీలు మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అనేక విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. క్రీడా రంగంలో క్రికెట్ అత్యంత ప్రాముఖ్యత క్రీడ కావడంతో చాలా మంది యువత మరియు విద్యార్థులు క్రికెట్ ఆడటానికి ఆసక్తి చూపుతున్నారని మీక తెలుసని అందువల్ల వరంగల్‌లో ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలనీ యువత మరియు విద్యార్థుల నుండి డిమాండ్ ఉందని తెలిపారు. వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారాని, అందులో భాగంగానే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్, ఓఆర్ఆర్, మెగా టెక్స్‌టైల్ పార్క్ మొదలైన వాటికి భారీ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే వరంగల్ నగరంలో ప్రత్యేక క్రికెట్ స్టేడియం మంజూరు చేస్తే వరంగల్ మహా నగరానికి మనిహారంగా మారుతుందని కోరారు. హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉన్నికిచెర్ల గ్రామంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన 30 ఎకరాల ప్రభుత్వ (%ఖఖణూ%) భూమి అందుబాటులో ఉందని, ఇది జాతీయ రహదారి 163కి ఆనుకుని ఉందని తెలియజేశారు.కావున వరంగల్ నగరానికి తెలంగాణ క్రీడా పాఠశాల మరియు ప్రత్యేక క్రికెట్ స్టేడియంను వీలైనంత తొందరగా మంజూరు చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి సారథ్యంలోని ఎమ్మెల్యేల బృందం చేసిన విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత శాఖ సెక్రెటరీకి ఫోన్ చేసి వరంగల్ నగరంలో తెలంగాణ క్రీడా పాఠశాల మరియు క్రికెట్ స్టేడియం ఏర్పాటు ప్రత్తిపాదనలు పరిశీలించి అందుకు అవసరమైన విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ నగరాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసేందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, అతి త్వరలో క్రీడా పాఠశాల మరియు క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**నమస్తే హైరాబాద్,:**చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ నారబోయిన బిక్షపతి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయ్యడం జరిగింది తదనంతరం.గజ్జి సాలమ్మ ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.తదనంతరం.ఆవుల ఐలయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఎండీ లాల్ మదర్ ఇటీవల మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పెద్దవంగర మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# శ్వేతార్కలో ఆడి కృత్రికోత్సవ పూజ





**కాజీపేట జూలై 20 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కముల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆడి కృత్తికోత్సవ పూజలు నిర్వహించడం జరిగింది దేవాలయ లో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవాసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిరికి విశేషంగా తొలుత గణపతి పూజ సుబ్రహ్మణ్య పాశుపత పూజ సంకల్పం విభూదితో అభిషేకం పంచామృతలతో అభిషేకం విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది అనంతరం సుబ్రమణ్య స్వామి మూల మంత్ర హెూమం నిర్వహించుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మరియు శివం దువ్వేది ఆనంద్ కుమార్ త్రిపాఠి రోహిత్ ఉపాధ్యాయ మనోజ్ త్రిపాఠి హరికృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ భక్తులందరికీ మహా ఆశీర్వచనం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ నాగమణి శ్యాంసుందర్ వెంకట సాయి తేజ గంటా శ్రీనివాసరావు పద్మ తదితరులు పాల్గొనిఅన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఆదివారం బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలకు హాజరై పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలు ఊరేగింపుగా తీసుకు వెళ్ళు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో గల శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవాలయంలో, మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్ నగర్, సాయి నగర్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ, తల్లి పోచమ్మ అమ్మవారి దేవాలయంలో,చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల శ్రీ మహా శక్తి లలిత పోచమ్మ దేవాలయంలో,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారాంలో గల శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ఇష్టమైన గారెలు, అప్పాలు నైవేద్యంగా సమర్పించి,బోనాలు సంపర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నానన్నారు. ఈ వేడుకలలో స్థానిక కాలనీ వాసులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలు








**నమస్తే హైదరాబాద్ (ఘట్కేసర్ )**ఘట్కేసర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అవుషాపూర్ కె ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు ,కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు రాష్ట్ర మరియు జిల్లా, నియోజకవర్గ మండల స్థాయి నాయకులు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరు బిక్షమయ్య గౌడ్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజా జీవితంలో ఉంటూ నా నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేస్తానని తెలిపారు నా జన్మ దిన వేడుకలకు విచ్చేసిన మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితురాలు బంధారపు విజయ చికిత్స కోసం ఎల్ఓసిని అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...




**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బంధారపు విజయ, గుండె సంబంధించిన చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్ లో చేరగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కొరకు 1,50,000 రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి నేడు హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలు భర్త బంధారపు కుమారస్వామికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎల్ఓసి కాపీ అందజేశారు... ఈ సందర్భంగా బంధారపు విజయ గుండె సంబంధించిన చికిత్స కొరకు ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే నాగరాజుకు, వారి కుటుంబ సభ్యులు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# బూడిద బిక్షమయ్య గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడిశాల సోమయ్య గౌడ్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గౌడిశాల సోమయ్య గౌడ్ ఆదివారం హైదరాబాదు మేడిపల్లి లోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సోమయ్య గౌడ్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజా జీవితంలో ఉంటూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, గౌడిశాల మహేష్ పాల్గొన్నారు.

# బూడిద బిక్షమయ్య గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంగాల మల్లేష్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ) :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల మల్లేష్ ఆదివారం హైదరాబాదులోని తన కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజా జీవితంలో ఉంటూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని కోరారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ స్నేహలత బోనం ఎత్తుకొని అందరికీ మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు పండగల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని తెలుసుకోవడంలో ఆసక్తిని చూపించాలన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణ మొదలగు వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్లలో చేసిన పాపాలకు శిక్షలు అమలు చేస్తే ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు సరిపోవు....

సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు స్థాయి మరచి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించిన ఎమ్మెల్యే నాగరాజు...
గూగుల్లో కచరా అని సెర్చ్ చేస్తే కేటీఆర్ పేరే వస్తుందని, నీ అంత కచరా రాష్ట్రంలో ఎవరూ లేరని దుయ్యబట్టారు...
కాళేశ్వరంలో పనిచేసిన ఇరిగేషన్ అధికారుల ఇండ్లలో సోదాలు చేస్తే వందల కోట్ల విలువైన ఆస్తులు బయటకు వచ్చాయి...
కేటీఆర్ ఇలాంటి లుచ్చా, లఫంగ, బట్టెబాజు మాటలు మరోసారి మాట్లాడితే నాలిక చీరేస్తానంటూ ఫైర్ అయిన ఎమ్మెల్యే నాగరాజు..








**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొనారు....

అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

కేటీఆర్ ను ఇలాంటి లుచ్చా, లఫంగ, బట్టెబాజు మాటలు మరోసారి మాట్లాడితే నాలిక చీరేస్తానంటూ ఫైర్ అయ్యారు. గూగుల్లో కచరా అని సెర్చ్ చేస్తే కేటీఆర్ పేరే వస్తుందని, నీ అంత కచరా రాష్ట్రంలో ఎవరూ లేరని దుయ్యబట్టారు. చట్టాన్ని నమ్మి వచ్చిన వారిమి కాబట్టే మీ పాపాలకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేచి చూస్తున్నామని అన్నారు. మీ తప్పులకు జైలుకు పోయే రోజులు దగ్గర పడుతున్న క్రమంలో ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేసస్తున్నావ్. మీరు చేసిన పాపాలకు,దౌర్జన్యాలకు,దోచుకున్న డబ్బులకు పూర్తి ఆధారాలు ఉన్నాయని త్వరలో ముందుకు వస్తాయి.కెసిఆర్ హయాంలో పెద్ద పెద్ద రిపోర్టర్లను సైతం అవహేళన్ చేసిన దాఖలాలు సమాజంలో ఉన్నాయి.మీ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన ఇరిగేషన్ అధికారుల ఇండ్లలో సోదాలు చేస్తే వందల కోట్ల విలువైన ఆస్తులు బయటకు వచ్చాయి.నిరసన తెలిపే స్వేచ్ఛకూడా లేకుండా చేసినవ్. నీ అయ్య పలికిన ప్రగల్భాలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయి. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలలో ఉచిత 200 యూనిట్ల విద్యుత్తు లేదా,ఉచిత బస్ లేదా,రైతు రుణమాఫీ లేదా ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తలేవా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను కళ్లుండి చూడలేని కబోదివి నువ్వు కేటిఆర్. ముఖ్యమంత్రి గారిపై నువ్వు మాట్లాడే భాష నీకంటే మాకు ఎక్కువ వస్తాయి. మేము భాష మాట్లాడితే బిడ్డా మీరు ఇక్కడ ఉండరు.ప్రశ్నించే మీడియా వారిని ఇతరులను టార్గెట్ చేస్తూ దాడులు చేస్తున్నారు.మీ అనైతిక నిర్ణయం వలన జిల్లా ముక్కలుగా ఏర్పడటం వలన ఈ రోజు జిల్లాలో ఉన్న మేధావులు జిల్లాలను కలపాలనే వార్తలు వస్తున్నాయి.అభివృద్ధి పేరుతో పదేళ్లు మోసం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ.అణగారిని వర్గాల అభివృద్ధి,అభ్యున్నతి కోసం పాటుపడుతున్నది కాంగ్రెస్ అని ఎమ్మెల్యేలు నాగరాజు తెలిపారు....

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# వ్యవసాయ అధికారి వేమనపల్లి మండలంలోనీ ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు.



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని నీల్వాయి ,ముల్క లపేట,గొర్లపల్లి,వేమనపల్లి, సుంపుటం గ్రామాలలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ తనిఖీలు నిర్వహించారు ,మొదటగా నీల్వాయి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లోని యూరియా అమ్మకాల తీరుని పరిశీలించారు,బిల్ బుక్స్ ,స్టాక్ రిజిస్టర్ నీ పరిశీలించారు,ఆ తరవాత రైతులతో మాట్లాడారు,ఎవరు కూడ యూరియా గురించి ఆందోళన చేందవద్దని రైతులకు సరిపడ యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి అని తెలియజేశారు,తదనంతరం పీఎం కిసాన్ నగదు రావాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా తప్పక తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు

# ప్రతి వినియోగ దారులు పియం జే జే వై, పియం యస్ బి వై చేసుకొని ఇన్సూరెన్స్ పొందండి.

## యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండల పరిధిలోని యూనియన్ బ్యాంకు బాలసముద్రం బ్రాంచ్ కొక్కంటి క్రాస్ లో యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పేద ప్రజకోసం ప్రధానమంత్రి జీవన భీమ యోజన, ప్రధానమంత్రి భీమ సురక్ష యోజన వంటి ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టినారు అని అన్నారు. కావున అకౌంట్ కలిగిన ప్రతి లబ్ధిదారులు పియం జే జే వై, పియం యస్ బి వై వంటి ఇన్సూరెన్స్ చేయించు కొని ప్రమాద భీమ పొందవచ్చు అని అన్నారు.గతం లో కూడా పియం జే జే వై, పియం యస్ బి వై ఇన్సూరెన్స్ లు చేయింకొని మరణించిన లబ్ధిదారులు కు రెండు లక్షల రూపాయలు ప్రమాద భీమ అందించడం జరిగిందన్నారు. కావున ప్రతి అకౌంట్ హోల్డర్ తప్పకుండ పియం జే జే బి వై, పియం యస్ బి వై లు చేయించుకోవాలని ఈ సువర్ణ అవకాశం మా బ్యాంకు వినియోగదారులు తప్పక వినియోగించుకోలని మేనేజర్ కోరారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్స్ మన్సూర్, నవీన్, విషువర్ధన్ రెడ్డి, సాయి తేజ రెడ్డి, బాబ్జాన్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గానికి నీటి విడుదలపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి సమస్యలు ఎదురవుతున్న రైతులకు తక్షణ సాయంగా నీటిని విడుదల చేయాలని కోరుతూ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి ని ఈ రోజు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా కలుసుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రి అధ్యక్షతన నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తక్షణ నీటి విడుదల అత్యవసరమని పేర్కొన్నారు..అదేవిధంగా, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలోని వేలాది ఎకరాల పొలాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, రైతులకు గొప్ప మద్దతు లభిస్తుందని వెల్లడించారు..ఈ అభ్యర్థనలపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన నీటి విడుదలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చెన్నూరు రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే స్పందనను రైతులు అభినందిస్తున్నారు..

# మార్కాపురం బస్టాండ్‌లో క్యాంటీన్ ధరలపై కలెక్టర్ సీరియస్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ తమీమ్ అన్సారీయా



**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం కలెక్టర్ డాక్టర్ తమీమ్ అన్సారీయా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయనతో పాటు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ కూడా ఉన్నారు.తనిఖీల సందర్భంగా బస్టాండ్ పరిసరాలలో శుభ్రత ????ం, ప్రయాణికులకు సరైన సౌకర్యాలు లేకపోవడం చూసి కలెక్టర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా క్యాంటీన్లలో అధిక ధరలు వసూలు చేస్తున్న విషయాన్ని గమనించి, క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్లు నిబంధనలను పాటించడం లేదని వ్యాఖ్యానించిన కలెక్టర్, అధికారుల నిర్లక్ష్యాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు మెరుగైన సేవలు అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు....

# అమృతరావును అభినందించిన నారా లోకేష్





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ కోసూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనాయకులు రాష్ట్ర తెలుగు నాడు స్టేట్ యూనియన్ (టిఎన్ఎస్ఎఫ్) ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ కీ శనివారం విచ్చేసిన రాష్ట్ర తెదేపా యువ నాయకులు, యువతకి స్ఫూర్తి ప్రదాత, రాష్ట్ర విద్య మరియు ఐ.టి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి బొకే అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులుగా అమృత రావు సేవలకు మెచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు

# నాణ్యతకు మారుపేరు హైదరాబాద్ సువర్ణం జువెలర్స్

**నమస్తే హైదరాబాద్ :**నల్లగొండ పట్టణంలో సువర్ణం జ్యువెలరీ హైదరాబాద్ షోరూం డైమండ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్ జూలై 19 ,20 తేదీలలో ఎగ్జిబిషన్ కార్యక్రమం నల్గొండలో కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్లో వివిధ రకాల బంగారు ఆభరణాలు ప్రదర్శిస్తున్నారు మరియు అదే విధంగా విక్రయిస్తున్న కస్టమర్ లందరూ ఈ ఎగ్జిబిషన్ ని సందర్శించి డైమండ్ ఆభరణాలు చూడవచ్చని మరియు విక్రయించవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నాణ్యతకు మారుపేరు సువర్ణం జువెలర్స్ వారు మన నల్లగొండ కి వచ్చి ఇక్కడ మేకింగ్ చార్జెస్ లేకుండా అమ్మకాలు జరపడం జరుగుతుంది. సువర్ణం జువెలర్స్ స్టోర్ మేనేజర్ కంఠాల కార్తీక్ మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జ్యువెలరీ రిటైలర్ సువర్ణం జువెలరీ మార్ట్ క్యాపిటల్ మార్కెట్లోకి వచ్చి గత ఐదు సంవత్సరాలుగా అమ్మకాలు జరపడం జరుగుతుంది అని తెలిపారు .

## కాజీపేట రైల్వే ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో 50 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి కేంద్ర మంత్రుల పర్యటనలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన









**నమస్తే హైదరాబాద్ :** కాజీపేట అయోధ్యపురం లో ఏర్పాటు చేస్తున్న రైల్వే ఇంటిగ్రేటెడ్ కొచ్ ఫ్యాక్టరీలో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు కాజీపేటలో శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరియు రైల్వే అధికారులు పర్యటించి కోచ్ ఫ్యాక్టరీ పనులు ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి స్థానికులు కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులతో అక్కడికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట రైల్వే ఫ్యాక్టరీకి స్థానికులే తమ విలువైన భూములను ఇచ్చారని కావున ఫ్యాక్టరీలో 50% శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు నష్టపరిహారం పెంచాలని ఇప్పటికీ పలువురు భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వలేదని తక్షణమే వారికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు కాజీపేట డివిజన్ ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు అన్ని అర్హతలు ఉన్నా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం మానుకోవాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలంటే బిజెపికి చిన్న చూపని బిజెపి మరియు కూటమిపాలిత రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని రానున్న రోజుల్లో బిజెపి పార్టీకి ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని అన్నారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు

ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సట్ల సదానందం అయోధ్యపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు విరాట్ శ్రీను యుజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బస్కె ప్రణయ్, కాజీపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భోగి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## అమాత్య... ఇందిరమ్మ బిల్లులు ఎక్కడ

# లబ్ధిదారుల సూటి ప్రశ్న




మాది సుపరిపాలనని, మాది ప్రజాపాలన అని ఆర్భాటంగా ప్రకటించి ఇందిరమ్మ ఇళ్ళను ఎంపిక చేసి లబ్ధిదారులను గోసపెడుతున్నారని, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ప్రశ్నించారు. శనివారం నాడు నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు కలవకుంట్ల సైదమ్మ అనే మహిళ ఆవేదనను పరిశీలించి బిల్లు రాక వారు పడుతున్న అరిగోస చూసి చెల్లించిన ఆయన మాట్లాడుతూ బేస్ మెట్టు కట్టగానే లక్ష రూపాయలు అకౌంట్ లో వేస్తామని లెంటల్ వరకు రాగానే మరొక లక్ష రూపాయలు వేస్తామని స్లాబ్ తర్వాత మరో లక్ష వేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒకసారి మీరు దిర్శించర్ల సందర్శించి వారి బాధలను గమనించి వారి సమస్యల పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఎన్నికల సందర్భంగా అలవిగాని వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయలేక తలలు పట్టుకుంటూ ఒక మంత్రిపై మరొక మంత్రి దుర్భాషలాడుకుంటూ చీటికిమాటికి ఢిల్లీ వెళుతూ వెళ్లబుచ్చుకుంటున్నారే తప్ప పరిపాల మీద ఇంకా పట్టు సాధించలేదని కళ్యాణ లక్ష్మి సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయలతో పాటు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే తులం బంగారం పెడతామన్న స్కీం ఏడ పోయిందని, చదువుకునే ప్రతి విద్యార్థికి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్న పథకం అటకెక్కించారని వివాహితురాలు అయినా ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నారని 500 గ్యాస్ పథకం ఒక గ్యాస్ మాటలేనని అర్థమైందని పరిపాలనలో పూర్తిగా విఫలం చెంది చీటికిమాటికి కేసిఆర్ ను ప్రతిగా ముఖంగా విమర్శించడంతోటే సరిపుచ్చుకుంటున్నారని ఆయన ఏద్దేవా చేశారు. నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు వాగ్దానాలు అమలు చేసి ప్రజల్లోకి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాగుల మీర, కల్వకుంట్ల సైదులు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నీ నిషేధించాలి

**నమస్తే హైదరాబాద్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధించాలని దీనిపై పంచాయతీ కార్యదర్శి ఈ అరవింద రెడ్డి, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాసుదేవరావు, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, ఎంఈఓ కోటిరెడ్డి లు మాట్లాడుతూ రీసైక్లింగ్ చేసే పద్ధతి లేకపోవడంతో 100 మైక్రోన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులన్నిటి పైన కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ప్లాస్టిక్ స్టిక్స్ ఉన్న ఇయర్ బర్డ్స్, బెలూన్లు, ప్లాస్టిక్ జండాలు, ప్లాస్టిక్ పుల్ల, కవర్లు తదితర 16 రకాల వివిధ వస్తువుల్ని నిబంధనలని ఉల్లంఘించి ఈ వస్తువులు ఎవరు తయారు చేసినా వినియోగించిన ఐదేళ్ల జైలు శిక్ష ,ఒక లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ కాలుష్యం అనుబాంబు కన్నా ప్రమాదమని మనం వాడి పడేసిన ఒక ప్లాస్టిక్ బాటిల్ భూమిలో కలవడానికి సుమారు 450 సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా జూట్, పేపరు ,జనపనార, కర్ర, స్టీల్ బ్యాగులను గుడ్డ సంచులను ప్రతి ఒక్కరు షాపింగ్ వెళ్లేటప్పుడు ఇంటి నుండే తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి ఈ అరవింద రెడ్డి, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు మాట్లాడుతూ ప్రతి నిమిషానికి ఒక లారీ ప్లాస్టిక్ తో నిండుతుంది. కావున ప్లాస్టిక్ తో పర్యావరణానికి ముప్పు పెరుగుతుందని రోజు రోజుకు కొండలా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించకపోతే ముందు తరాల వారికి ప్లాస్టిక్ వ్యర్థాల వల్లనే పెనుముప్పు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని కాన్సర్ కు కారణం కేవలం ప్లాస్టిక్ మాత్రమేనని కొన్ని పరిశోధనల్లో తేలిందన్నారు. కావున ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను పూర్తిస్థాయిలో నిషేధిద్దామని అన్నారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవుదామని అన్నారు . కవర్లు




తిని మూగజీవాలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఒక ఆవు కడుపులో 10 కేజీల ప్లాస్టిక్ ఉన్నట్లు ఇటీవల శాస్త్రవేత్తలు తెలిసి చెప్పారని అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధించాలని ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, ఏ.పిఎం విద్యాసాగర్, ఏ ఎస్ఐ జిలాని భాష, హౌసింగ్ ఏఈ రాజగోపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వై.రహిముల్లా, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్లు ఎన్ సాంబయ్య, మోబీన మౌలాలి, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, నీటిపారుదల సంఘ చైర్మన్ పాలపర్తి రమణయ్య, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నొస్సం నాగేంద్రచారి, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ వాడే వాహనదారులకు కలెక్టర్ సైర్ప్రైజ్.

మన భద్రత కోసం రోడ్డుపై ప్రయాణం చేసేటపుడు హెల్మెట్ ధరించాలని పదే పదే పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు చెబుతూ, అవగాహన కల్పిస్తూ ఉంటారు. వినని వారికి ఫైన్ లు వేస్తారు. అయినా కొందరిలో మార్పు రావడం లేదు. ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట ప్రమాదాలు జరుగుతూ మరణిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం , తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురువుతున్నారు వాహనదారులు. అయితే ఈ ప్రమాదాలపై దృష్టి పెట్టిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రాఫిక్ పోలీసులు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు హెల్మెట్స్ పెట్టుకొని రూల్స్ పాటించే వారికి రోడ్డు సేఫ్టీ సర్ప్రైజ్ గిఫ్ట్ పేరుతో బహుమతులు అందజేశారు.రోడ్డు సేఫ్టీ సర్ప్రైజ్ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న వాహనదారులను ఆపి వారికి సర్ప్రైజ్ గిఫ్ట్ అందచేసారు. పట్టణంలో హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహన దారులను ఆపి కలెక్టర్ జితేష్ వి పాటిల్ సర్ప్రైజ్ గిఫ్ట్ లు అందించారు. రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కోసం చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి సానుకూల స్పందన లభించింది. హెల్మెట్ ప్రాధాన్యతపై రవాణా అధికారులు ప్రజల్లో చైతన్యానికి వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హెల్మెట్ లేని వారికి ఫైన్ లు విధించే సిబ్బంది, హెల్మెట్ ధరించే వారికి ప్రోత్సాహకాలు అందించటంతో చైతన్యం కల్పించింది. హెల్మెట్ ప్రాధాన్యను తెలియజేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు హెల్మెట్ పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. హెల్మెట్ మనకు ప్రమాద సమయంలో ఒక రక్షణ కవచంగా నరిచేస్తుందని తెలిపారు.



## ఏం చేశారు, ఏం తెచ్చారు అంటున్నారు.. కళ్లు తెరిచి చూడండి కనిపిస్తోంది

వరంగల్ జిల్లాలోని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ పాటు కలిసి పరిశీలించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. సుమారు 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్ ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కూడా ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయని. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత, కాజీపేటలో రైల్వే ఇంజన్లు, కోచ్‌లు, వ్యాగన్లు తయారీకి పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీసుకుని, మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఆ తర్వాత ప్రధాని మోదీనే స్వయంగా ఇక్కడికి వచ్చి భూమిపూజ చేశారని.. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మోదీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారనడానికి ఇదే నిదర్శనమని కిషన్ రెడ్డి తెలిపారు. అప్పుడు వినలేదు.. ఇప్పటికైనా భూమిని కేటాయించండితెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమే. వరంగల్‌లో రింగ్‌రోడ్‌లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసింది. టెక్స్‌టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసింది. వెయ్యి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించడం జరిగింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అవసరం ఎంతో ఉందని నేను గత బీఆర్ఎస్ పాలన సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అనేకసార్లు లిఖితపూర్వకంగా విన్నవించాను. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇదే విషయంపై విన్నవించాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీకి అప్పగిస్తే, వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యం కలుగుతుంది. కళ్లు తెరిచి చూడండి, చెవులతో వినండి!ఇదిలా ఉండగా ప్రతిపక్షాలపై కేంద్రమంత్రి విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు? బిజెపి ఏం తెచ్చింది? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అలాంటి వారు తమ కళ్లు తెరిచి చూడాలి, చెవులుంటే వినాలి. మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూడాలని నేను కోరుతున్నానని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా కాజీపేటకు వచ్చి రైల్వే మాన్యుఫాక్చరింగ్ పనులను పర్యవేక్షించడం.. ఆయన రైల్వేల అభివృద్ధిపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని కిషన్ రెడ్డి తెలిపారు. వందేభారత్ రైళ్లు, రైల్వేస్టేషన్ల అభివృద్ధి, రైల్వేల విస్తరణ.. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అశ్వినీ వైష్ణవ్ తెలంగాణ రైల్వేల ముఖచిత్రాన్ని మారుస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.

# ఘనంగా నారాయణ స్కూల్లో ఆషాఢ బోనాల ఉత్సవం

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో గల నారాయణ స్కూల్లో ఆషాడ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏజీఎమ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర పండుగ అయిన బోనాల పండగ ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేసి తెలంగాణ వారసత్వాన్ని, సంస్కృత, సాంప్రదాయాలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి, ఏవో తరుణ్ రెడ్డి , ఏడీలు విజయ్, ఫరీద, వీపీ లు ఆఫ్రీన్, కవిత, జ్యోతి మరియు విద్యార్థినిలు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు




# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి-జడ్జి కె.భవ్య

**నమస్తే హైదరాబాద్ :** మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య కోరారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం, తమకు జరుగుతున్న అన్యాయాలపై చట్టాలను రక్షణగా ఉపయోగించుకొవాలన్నారు.మహిళలు గృహహింస కు గురైతే కోర్టులో కేసు వేసుకోవచ్చన్నారు.గృహహింస కేసులో మహిళలకు షెల్టర్, నష్టపరిహారం, భరణం,స్త్రీ ధనం తిరిగి ఇవ్వడం కోసం చట్టం పని చేస్తుందన్నారు. మొదటి అదనపు జడ్జి ఎం డీ. ఉమర్ మాట్లాడుతూ, భారతీయ కుటుంబ వ్యవస్థ బలమైనదని,దాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వివాహాలు ,కుటుంబం, సంసారాల్లో మూడవ వ్యక్తి ప్రమేయం వలన గొడవలు వస్తాయని,వాటి వలన కోర్టు వరకు రావాల్సి వస్తుందన్నారు. రెండవ అదనపు జడ్జి జకీయా సుల్తానా మాట్లాడుతూ, గృహహింస చట్టంలో భాగంగా కుటుంబం నుండి వేరుగా వేరే ప్రాంతంలో నివసించే వారిపై కేసులు పెట్టడం తగదన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు,గట్ల నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు, సామ నవీన్ కుమార్, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, పారాలీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సినిమా



## 350 కోట్లు గంగపాలు చేసిన సినిమా

ఈ ఏడాది భారీ అంచనాల మధ్య విడుదలై అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాలు చాలానే ఉన్నాయి. కోట్లతో నిర్మించిన సినిమాలు చివరకు నిర్మాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా సైతం అలాంటి జానరే. రూ.350 కోట్లతో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..? అదే విడాముయార్చి. అజిత్ కుమార్, త్రిష జంటగా నటించిన ఈ చిత్రానికి మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహించారు. 2025లో భారీ హైప్ మధ్య అత్యంత ఎదురుచూస్తున్న తమిళ విడుదలలలో ఒకటి. రూ.350 కోట్లతో నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. మన దేశంలో రూ.81 కోట్లు.. ప్రపంచవ్యాప్తంగా రూ.135.65 కోట్లు మాత్రమే రాబట్టింది.

థియేటర్లలో డిజాస్టర్ అయిన ఈ సినిమా ఇప్పుడు ప్రముఖ నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్ అవుతుంది. ఈ సినిమాకు %×వీణఎ% రేటింగ్ 6.8/10 సంపాదించుకుంది. భారీ హైప్ నెలకొన్న ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ కమర్షియల్ హిట్ కాలేదు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విడాకులు తీసుకోవాలనుకుంటున్న అరుణ్, కయల్ అనే జంట చివరిసారిగా ఒక రోడ్ ట్రిప్ వెళ్లాలనుకుంటారు. దీంతో అజర్ బైజాన్ గుండా రోడ్ ట్రిప్ వెళ్తారు. అప్పుడే వారిద్దరిని కొందరు కిడ్నాప్ చేస్తారు. ఆ తర్వాత ఓ షాకింగ్ రహస్యం కథ మొత్తాన్ని మలుపులు తిప్పుతుంది. అద్భుతమైన విజువల్స్, సస్పెన్స్ నిండిన కథనంతో.. క్లైమాక్స్ ప్రేక్షకులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. ఇందులో ఎప్పటిలాగే అజిత్, త్రిష అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. థియేటర్లలో డిజాస్టర్ అయిన ఈ సినిమా ఓటీటీలో మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంది. విడాముయార్చి సినిమా ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్ అవుతుంది.





## పనస పండు తింటే లాభాలా..?

పనస తొనలతో డైజెషన్ బాగుంటుంది. శక్తిని పెంచే నేచురల్ ఫుడ్ పనస పండు. పనస వలన చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పనసలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల మంచి ఆరోగ్యాన్నిస్తుంది. ఈ పండులో 'ఎ','సి' విటమిన్లు స్వల్పంగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం మెండుగా ఉండి ఆరోగ్యానికి బాగా సహాయపడతాయి. పనసపండులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ శక్తిని మెరుగు పరుస్తుంది. అజీర్తి, అల్సర్లను కూడా నయం చేస్తుంది. పనస పండు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. రక్తహీనతను తగ్గించడంలో కూడా ఎంతగానో సహాయం చేస్తుంది. అంతేకాదు.. చర్మానికి మంచి నిగారింపు తీసుకొస్తాయి. కేశసౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. జుట్టు వృద్ధికి బాగా ఉపయోగపడతాయి. ఎముకల బలానికి పనస తొనలు బెస్ట్ ఫుడ్ అంటున్నారు నిపుణులు. పనస తొనలు తినటం వల్ల మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రశాంతతను కూడా కలిగిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

పనస పండులో సహజసిద్ధ చక్కెర్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. డయాబెటిక్ బాధితుల్లో రక్తంలోని చక్కెర స్థాయిలను పనస స్థిరంగా ఉంచుతుంది. అలాగే, మధుమేహం రాకుండా నియంత్రిస్తుంది. పనసలో యాంటీ-యాక్సిడెంట్లు, విటమిన్-%జ%, పనసలో విటమిన్-%ా% పుష్కలంగా ఉంటాయి. ఆస్తమాను తొలగించి, ఎముకలకు బలాన్నిస్తుంది. అనీమియాను దూరం చేస్తుంది. పనసలోని విటమిన్-%ా% మెదడు నరాలను బలపరుస్తుంది.



## వర్షాకాలంలో ఈ హెర్బల్ టీ ట్రై చేయండి.. ఆ వ్యాధులకు చెక్ పెట్టండి..

వర్షాకాలం వచ్చిందంటే అనేక రకాల వ్యాధులు కూడా వస్తాయి. చల్లని గాలి, తడి బట్టలు, వాతావరణంలో తేమ మన రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. ఈ సీజన్‌లో జలుబు, దగ్గు, కడుపు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. ఇది మాత్రమే కాదు ఈ సమయంలో చాలా మంది చర్మ దద్దుర్లు, దురద, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, కాలేయ సమస్యలతో కూడా ఇబ్బంది పడుతారు. అటువంటి పరిస్థితిలో మీ కుటుంబంలోని పిల్లలు, పెద్దలు ఈ వ్యాధుల నుండి సురక్షితంగా ఉండాలని అనుకుంటే.. మీ ఆహారంలో ఆయుర్వేదాన్ని చేర్చుకోవాలి. ముఖ్యంగా ఈ హెర్బల్ టీ శరీరాన్ని డీటాక్సిఫై చేయడంలో సహాయపడటమే కాకుండా వర్షాకాలంలో వచ్చే అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. హెర్బల్ టీ కి కావాల్సిన 8 పదార్థాలు :

తులసి ఆకులు %-% రోగనిరోధక శక్తికి సహజ కవచం

అల్లం %-% జలుబు, జీర్ణక్రియకు పరిష్కారం

పిప్పలి %-% జీర్ణక్రియ, దగ్గుకు దివ్యౌషధం

దాల్చిన చెక్క %-% రక్తంలో చక్కెర నియంత్రణ, కొవ్వును కరిగిస్తుంది.

లవంగాలు %-% యాంటీ బాక్టీరియల్ శక్తికి మూలం

యాలకులు %-% రుచితో పాటు జీర్ణక్రియకు సహాయపడుతుంది

పసుపు పొడి %-% శరీర నిర్విషీకరణ మరియు శోథ నిరోధక శక్తి

నీరు %-% జీవితానికి ఆధారం

నిమ్మరసం %-% విటమిన్ సి సమృద్ధిగా ఉండడంతో పాటు రుచిలో మెరుగ్గా ఉంటుంది.

ఈ పదార్థాలన్నింటినీ నాలుగు కప్పుల నీటిలో వేసి తక్కువ మంట మీద మరిగించాలి. ఈ మిశ్రమం రెండు కప్పులకు వచ్చినప్పుడు దాన్ని వడపోసి కప్పులో పోసుకోవాలి. ఇప్పుడు దానికి కొన్ని చుక్కల నిమ్మరసాన్ని జోడించవచ్చు. ఇది ప్రతి సిప్‌తో మీ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది.

ఈ హెర్బల్ టీ ప్రయోజనాలు :

బలమైన రోగనిరోధక శక్తి

వర్షాకాలంలో వైరల్ ఫీవర్ , జలుబు ప్రమాదం చాలా మందిని వేధిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈ హెర్బల్ టీ ని ప్రతిరోజూ తీసుకుంటే మీ రోగనిరోధక శక్తి బలోపేతమవుతుంది. పదే పదే అనారోగ్యానికి గురికాకుండా ఉంటారు.

జీర్ణక్రియ మెరుగ్గా..

అల్లం, పిప్పలి ఉండటం వల్ల ఈ టీ జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా వర్షంలో.. కడుపు నొప్పి, విరేచనాలు లేదా గ్యాస్ సమస్యలు సర్వసాధారణం. ఈ టీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది.

బరువు తగ్గడంలో.. మీరు బరువు తగ్గడానికి ట్రై చేస్తుంటే.. ఈ హర్బల్ టీ ని తీసుకోవడం గొప్పగా ఉంటుంది. ఇందులో ఉండే దాల్చిన చెక్క, పసుపు జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. దీంతో అటోమేటిక్‌గా బరువు తగ్గుతారు.

## మాంచెస్టర్ టెస్ట్‌లో నంబర్ వన్‌గా రిషబ్ పంత్.. చరిత్ర సృష్టించడానికి 40 అడుగుల దూరంలో..



భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాడిగా నిలవడానికి కేవలం కొన్ని పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం ఈ రికార్డు భారత టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది.ప్రస్తుత గణాంకాల ప్రకారం, రోహిత్ శర్మ 69 ఇన్నింగ్స్‌లలో 2716 పరుగులు చేసి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. రిషబ్ పంత్ 67 ఇన్నింగ్స్‌లలో 2677 పరుగులు సాధించి రోహిత్ తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. అంటే, రోహిత్ శర్మ రికార్డును అధిగమించడానికి పంత్‌కు కేవలం 40 పరుగులు మాత్రమే అవసరం.ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (79 ఇన్నింగ్స్‌లలో 2617 పరుగులు) మూడో స్థానంలో, శుభ్‌మన్ గిల్ (65 ఇన్నింగ్స్‌లలో 2500 పరుగులు) నాలుగో స్థానంలో, రవీంద్ర జడేజా (64 ఇన్నింగ్స్‌లలో 2212 పరుగులు) ఐదో స్థానంలో ఉన్నారు.రిషబ్ పంత్ ఇటీవల కాలంలో అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో అతని బ్యాటింగ్ పరుగుల వరద పారిస్తోంది. ఆడిన ఆరు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలు సాధించి జట్టుకు కీలక పరుగులు అందించాడు. లార్డ్స్‌లో జరిగిన టెస్టులో వేలుకు గాయమైనప్పటికీ, మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టుకు అతను అందుబాటులో ఉంటాడని జట్టు యాజమాన్యం ధృవీకరించింది. ఇది భారత జట్టుకు శుభవార్త.మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టులో రిషబ్ పంత్ మరో 40 పరుగులు చేస్తే, రోహిత్ శర్మను అధిగమించి %ఔజ% చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ఈ ఘనత అతని కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. పంత్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో, ఒత్తిడిలో బౌండరీలు రాబట్టే సామర్థ్యంతో భారత జట్టుకు ఎంతో ప్రయోజనకరంగా మారుతున్నాడు.ఈ రికార్డుతో పాటు, పంత్ ఇప్పటికే %ఔజ% చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను 35 మ్యాచ్‌ల్లో 62 సిక్సర్లు బాది ఈ రికార్డును సాధించాడు, గతంలో రోహిత్ శర్మ పేరిట (56 సిక్సర్లు) ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. మాంచెస్టర్ టెస్ట్ భారత జట్టుకు సిరీస్‌ను సమం చేయడానికి కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ తన బ్యాటింగ్‌తో జట్టును గెలిపించడమే కాకుండా, వ్యక్తిగతంగా ఒక అద్భుతమైన రికార్డును నెలకొల్పాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..